WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వర్తమాన వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్

బుధవారం 16 అక్టోబర్ 2024

పేజీలు :8

హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

# పేరుకుపోయిన నిల్వలు

## పడిపోతున్న పత్తి ధర

## అధిక తేమతో ఇబ్బందులు



**కాశీబుగ్గ**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో మంగళవారం పత్తి ధరలు తగ్గుముఖం పట్టాయి. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. ఈ నెల నుంచి మద్దతు ధర క్వింటాకు రూ. 7,521 ఉండగా మంగళవారం రూ. 6,900 పలికింది. తేమ అధికంగా ఉండడం వల్లే ధర తగ్గుతున్నదని అధికారులు తెలిపారు. రైతులు పత్తిని ఆరబెట్టుకొని వస్తే మద్దతు ధర వచ్చే అవకాశం ఉన్నట్లు చెప్పారు. మంగళవారం 1,592 బస్తాలు రాగా లూజు 37 క్వింటాళ్లు వచ్చినట్లు తెలిపారు. గరిష్ఠంగా రూ. 6,900, మధ్య రకం రూ. 6,350, కనిష్ఠంగా రూ. 5 వేలు ధర పలికింది. గత ఏడాది అత్యధికంగా క్వింటాకు రూ. 7,160 రాగా, ఈ సీజన్ ప్రారంభంలో రూ.7 వేల వరకు ధర పలికింది. అంతర్జాతీయ మార్కెట్‌లో దూదికి డిమాండ్ లేకపోవడంతో నిల్వలు పెరిగిపోయాయని, దీంతో ధర తగ్గే అవకాశాలున్నట్లు వ్యాపార వర్గాలు తెలిపాయి. దీంతోపాటు తేమ 15 నుంచి 30 శాతం వరకు ఉంటుందన్నారు. భారత ప్రభుత్వ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఇప్పటికే టెండర్లు ఖరారైనట్లు సమాచారం. అలాగే వరంగల్ మార్కెట్ కమిటీ పరిధిలో 27 జిన్నింగ్ - మిగతా3లో

# భారీగా పిడిఎస్ బియ్యం పట్టివేత

## 161 క్వింటాల బియ్యం పట్టివేత..

## వాటి విలువ 4, 19,000 రూపాయలు...

**పరకాల, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి.**

అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని డంప్ చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఏసిపి మధు సూదన్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్‌తో పాటు పరకాల పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించగా పరకాల పట్టణానికి చెందిన ఋషి రఘు (51) జ్యోతి రైస్ మిల్ యజమాని తోపాటు సుకనపల్లి ఉప్పలయ్య (60) వద్ద నుండి లోడ్ చేస్తున్న సుమారు - మిగతా3లో



## అద్దె బకాయిల భారం

# గురుకులాలకు తాళం

- ఎనిమిది నెలలుగా చెల్లించని కాంగ్రెస్ ప్రభుత్వం
- విసిగిపోయి తాళం వేసి భవన యజమానుల నిరసన
- పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని ఆగ్రహం
- పాఠశాలల బయటే సిబ్బంది, విద్యార్థుల పడిగాపులు
- ఆందోళనతో దిగి వచ్చిన ప్రభుత్వం
- సాయంత్రం కొన్ని నెలల అద్దె విడుదల

**తొర్రూరు**

పేద విద్యార్థులకు కార్పొరేట్ తరహా విద్యనందించే లక్ష్యంతో గత కేసీఆర్ సర్కారు గురుకులాల వ్యవస్థకు శ్రీకారం చుడితే ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం మాత్రం నిర్వీర్యం చేయాలని - మిగతా3లో



# అద్దె బకాయిల భారం గురుకులాలకు తాళం

-మొదటిపేజీ తరువాయి

చూస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటికీ విద్యాశాఖను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడమే గాక ఎనిమిది నెలలుగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల అద్దె బకాయిలు చెల్లించకుండా తాత్సారం చేస్తోంది. ఈ విషయమై పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పెడచెవిన పెట్టడంతో విసిగిపోయిన భవనాల యజమానులు మంగళవారం ఉమ్మడి జిల్లాలోని పాఠశాలల గేట్లకు తాళాలు వేసి నిరసన తెలిపారు. దీంతో దసరా సెలవుల తర్వాత పాఠశాలలకు చేరుకున్న అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులను బడి బయటే ఉండాల్సి వచ్చింది. అయితే యజమానుల ఆందోళనతో దిగొచ్చిన సర్కారు కొన్ని నెలల బకాయిలు విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో పాఠశాలలు తెరుచుకు న్నాయి. మిగతావి కూడా వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ గురుకులాల భవనాల అద్దె చెల్లింపులను ప్రభుత్వం కొద్ది నెలలుగా నిలిపివేయడంతో వాటి యజమానులు మంగళవారం పాఠశాలల గేట్లకు తాళాలు వేశారు. సిబ్బంది, విద్యార్థులను లోపలికి అనుమతించకపోవడంతో వారు బయటే పడిగాపులు కాయాల్సి వచ్చింది. పలుమార్లు అధికార యంత్రాంగానికి, మంత్రులను కలిసి విన్నవించినా వారు పట్టించుకోకపోవడంతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ప్రతి నెల ఈఎంఐ చెల్లించడం కోసం అప్పు చేయాల్సి వస్తున్నదని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సిబిల్ స్కోర్ దెబ్బతిని రుణాలు తీసుకోలేని పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఓ వైపు యజమానుల ఆందోళనలు, మరోవైపు తాళాలు తీయకుండా క్రిమినల్ కేసులు పెడుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించడంతో పరిస్థితి చేయిదాటుతుందని ప్రభుత్వం భావించింది. చివరికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలుగచేసుకుని సాయంత్రం వరకు కొన్ని నెలల బకాయిలు విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో తిరిగి గేట్లు తెరుచుకున్నాయి. బీసీ గురుకులాలకు మూడు నెలలు, మైనార్టీ గురుకులాలకు నాలుగు నెలల అద్దె బకాయిలను యజమానుల అకౌంట్లలోకి నేరుగా పంపిడంతో భవనాల యజమానులు కొంత ఊరట చెందారు.

**పాఠశాల బయటే పడిగాపులు**

గురుకులాలకు గేట్లు వేయడంతో అధ్యాపకులు, విద్యార్థులు బయటే పడిగాపులు కాయాల్సి వచ్చింది. దసరా పండుగ తర్వాత పాఠశాలలు తిరిగి ప్రారంభం కావడంతో ఉత్సాహంగా వచ్చిన పిల్లలు తాళం వేసి ఉండడం చూసి నివ్వెరపోయారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా చాలాచోట్ల గురుకులాల వద్ద ఇదే పరిస్థితి కనిపించింది. వరంగల్‌లోని ఉర్సు గుట్ట వద్ద ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాల, కళాశాల భవనం, నర్సంపేట ద్వారకాపేటలోని ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల బాలుర కళాశాల వసతి గృహానికి, సర్వాపురం శివారులోని గిరిజన సంక్షేమ బాలికల జూనియర్ కళాశాల, చెన్నారావుపేట బాలికల సాంఘిక సంక్షేమ, ఖానాపురం మండలం ఐనపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల, దుగ్గొండి మండలం గిర్నిబావిలోని ఎంజేపీ గురుకుల పాఠశాలలకు యజమానులు తాళం వేశారు. అలాగే మహబూబాబాద్ జిల్లా తొర్రూరుతో పాటు నాంచారిమడూర్‌లోని జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాల, తొర్రూరులోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల, గూడూరు ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలకు తాళం వేశారు. భూపాలపల్లి జిల్లా రేగొండలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర, గాంధీనగర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల ఆశ్రమ గురుకుల పాఠశాల, ములుగు మండలం మల్లంపల్లిలో కొనసాగుతున్న ఏటూరునాగారం టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలుర జూనియర్ కాలేజీకి యజమానులు తాళం వేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత కేవలం ఒక నెలకు సంబంధించిన అద్దెను మాత్రమే యజమానులకు చెల్లించగా సుమారు ఎనిమిది నెలల బకాయిల చెల్లింపు పెండింగ్‌లో పెట్టడంతో భవన యజమానులు గేట్లకు తాళాలు వేసి మంగళవారం నిరసన తెలిపారు.

**చెట్ల కింద పడిగాపులు.. మధ్యాహ్న భోజనానికీ తిప్పలు**

ఏటూరునాగారం సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ములుగు మండలంలోని మల్లంపల్లిలోని అద్దె భవనంలో కొనసాగుతోంది. అద్దె బకాయిల కోసం యజమానుల గేట్లకు తాళం వేయడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థులు, వారిని తీసుకొచ్చిన తల్లిదండ్రులు గురుకుల ఆవరణలో ఉన్న మామిడి చెట్ల కింద పడిగాపులు కాశారు. ఈ గురుకులంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ కలిపి 600మంది చదువుతుండగా సెలవుల ముగియడంతో మంగళవారం వచ్చారు. మధ్యాహ్న భోజనం లేక ఆకలికి అలమటించారు. సాయంత్రం వరకు తాళం తీయకపోవడంతో గురుకుల సిబ్బంది తల్లిదండ్రులకు నచ్చజెప్పి తాము సమాచారం అందించినప్పుడు విద్యార్థులను తీసుకొని రావాలని చెప్పి ఇంటికి పంపించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన కొందరు తల్లిదండ్రులు గురుకుల సిబ్బందితో గొడవ పడి పిల్లలను తీసుకొని వెళ్లారు. ఈ విషయమై ప్రిన్సిపాల్ అంకయ్యను వివరణ కోరగా కిరాయి చెల్లించకపోవడంతో భవన యజమాని వద్ద పనిచేసే వ్యక్తి వచ్చి తాళం వేశాడని, యజమానితో మాట్లాడినప్పటికి వినలేదని తెలిపారు. తాను ఉపాధ్యాయులతో కలిసి ఆర్సీవో కార్యాలయానికి వెళ్తున్నట్లు తెలిపారు. అలాగే రేగొండలోనూ మధ్యాహ్నం వరకు గేట్లకు తాళం తీయకపోవడంతో విద్యార్థులు పస్తులుండాల్సి వచ్చింది.

**ఎన్నోసార్లు చెప్పినా పట్టించుకోలేదు..**

రాష్ట్ర ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. విద్యార్థులకు ఇబ్బంది కావద్దని ఎనిమిది నెలలుగా ఎదురుచూశాం. గురుకుల పాఠశాల భవనానికి నెలకు రూ.3 లక్షలు, కళాశాల భవనానికి నెలకు రూ.4,50,601 చొప్పున యజమానులకు ఎనిమిది నెలల బకాయిలు రావాల్సి ఉంది. బ్యాంకుల్లో తెచ్చుకున్న లోన్లకు కిస్తీలు సకాలంలో చెల్లించేందుకు అప్పులు చేస్తున్నారు. మా బాధను అర్థం చేసుకొని బకాయిలు చెల్లించాలని ఉన్నతాధికారులకు విన్నవించాం. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో చేసేది లేక భవన యజమానులందరం కలిసి గేట్లకు తాళాలు వేసి నిరసన తెలపాల్సి వచ్చింది. ప్రభుత్వం కొన్ని నెలల బకాయిలు విడుదల చేసినందుకు ధన్యవాదాలు. మిగితావి కూడా త్వరలో చెల్లిస్తారన్న ఆశాభావంతో ఉన్నాం.

## గేట్లకు తాళాలు వేసిన వారిపై క్రిమినల్ చర్యలు

**హైదరాబాద్ :** రుకుల పాఠశాల గెట్లకు తాళాలు వేసిన వారి పై క్రిమినల్ కేసులు వేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'దసరా సెలవుల అనంతరం విద్యాశాఖకు సంబంధించి గురుకులాలు, కాలేజీలు , పాఠశాలలు ప్రారంభం అవుతున్నాయి. 70 శాతం గురుకులాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఇది ఈ 10 నెలల్లో పెట్టిన బకాయిలు కాదు.. ఈ విషయాన్ని యజమానులు గమనించాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో వివరాలు తెప్పించుకుని సమావేశాలు కూడా నిర్వహించాం. నేడో రేపో నిధులను ప్రభుత్వం విడుదల చేయబోతుంది. ఈ సమయంలో ఎవరి మాటలో పట్టుకుని కావాలని కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని కోరుతున్నాను. ఇది మంచిది కాదు. ప్రభుత్వం బకాయిలు చెల్లించే ప్రక్రియ కొనసాగుతుంది. గురుకుల మంత్రిగా విజ్ఞప్తి చేస్తున్నా. గురుకులాలకు పెట్టిన బ్యానర్లను వెంటనే తొలగించాలి. విద్యార్థులకు సక్రమంగా తరగతులు నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలి. లేదంటే ప్రభుత్వపరంగా చర్యలు ఉంటాయి.పాత బకాయిలు ఇప్పించే బాధ్యత మాది. నేను, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్ని గురుకులాలపై సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. గురుకుల భవన యజమానులకు విజ్ఞప్తి వెంటనే బ్యానర్లు తొలగించాలి. విద్యార్థులకు స్వాగతం పలకండి. వారి విద్యా బోధనకు ఆటంకం కలిగిస్తే చట్టపరంగా ఎటువంటి చర్యలు ఉంటాయో మీకు తెలుసు. మీకు బకాయిని చెల్లించే బాధ్యత మాది.. లేదంటే నన్ను గానీ, ముఖ్యమంత్రి గారిని గానీ లేదా అధికారులను కలవండి. పాత బకాయిలతో సహా మెస్ ఛార్జీలు మూడు రోజుల క్రితమే చెల్లించాం. గురుకులాలు తాళం వేసి తలుపులు వేస్తే కఠిన చర్యలు ఉంటాయి. గురుకుల ప్రిన్సిపల్, అర్సీవోలు ఎక్కడైనా యజమానులు ఇబ్బందులు పెడితే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు చేయండి. క్రిమినల్ చర్యలు తీసుకోండి. కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తున్నాం.. ప్రత్యామ్నాయంగా అక్కడి నుంచి ఖాళీ చేసి వేరే భవనాలు చూడండి. బకాయిలు చెల్లించే బాధ్యత

## పేరుకుపోయిన నిల్వలు

-మొదటిపేజీ తరువాయి

మిల్లులుండగా అందు లో ఆధునికమైన 13 టీఎంసీ మిల్లులను నోటిఫై చేసినట్లు తెలిసింది. ఇప్పటి వరకు మార్కెట్ కమిటీ సిబ్బంది 10 టీఎంసీ మిల్లుల్లో సీసీఐకి సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేసినట్లు సమాచారం.

## భారీగా పిడిఎస్ బియ్యం పట్టివేత



-మొదటిపేజీ తరువాయి

2, 63.000 రూపాయల విలువ గల 101 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాళ్లు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన టాటా ఏస్ వాహనం ఏపీ 01 వై 3418 జప్తు చేశారు. నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన పరశబోయిన కుమారస్వామి వద్ద నుండి ఒక లక్ష 17 వేల రూపాయల విలువ గల 45 క్వింటాల బియ్యంతో పాటు టీఎస్-02-యు డి-1338 వాహనాన్ని స్వాధీన పరుచుకున్నారు. అదేవిధంగా నర్సక్క పల్లి గ్రామానికి చెందిన తూర్పాటి ఐలయ్య ఇంటి వద్ద డంపు చేసిన 39వేల విలువగల 15 క్వింటాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.పరకాల, నడికూడ మండలలో చుట్టుపక్కల గ్రామాల నుంచి పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసి అధిక ధరకు విక్రయించి అక్రమ లబ్ధి పొందుతున్నట్లు విచారణలో తేలింది. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న ఆస్తులను, అశోక్ లేలాండ్ వాహనాన్ని తదుపరి చర్యల నిమిత్తం పరకాల పోలీసులకు అప్పగించారు. ఈ దాడులలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎస్. రాజు, ఆర్ఎస్ఐ భాను ప్రకాష్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు పట్టిన గతే మీకూ...ౖ

**నిజామాబాద్ :** టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ పర్యటన సందర్భంగా స్థానిక ఎంపీ అరవింద్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో ఆయన రియాక్ట్ అవుతూ కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు. మహేష్ గౌడ్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కౌన్సిలర్‌గా కూడా గెలవలేని వారు తన గురించి మాట్లాడతారా అంటూ ఫైరయ్యారు. కాంగ్రెస్ పాలనలో ఆలయాలకు రక్షణ కరువైందని, బీజేపీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి ఓటేసిన ప్రజలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా వేస్తారని ధీమా వ్యక్తం చేశారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా నిజామాబాద్ లోక్ సభ పరిధిలో రైల్వే బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు అరవింద్. 7చోట్ల బ్రిడ్జిల నిర్మాణం జరుగుతోందని, తన వల్లే జిల్లాలో కాంగ్రెస్ వీక్ అయ్యిందని అన్నారు. 93 కోట్ల రూపాయలతో చేపట్టిన మాధవనగర్ ఆర్వోబీ, రోడ్ల విస్తరణ ఇలా నియోజకవర్గానికి చాలా చేశానని వివరించారు ఎంపీ. రాష్ట్ర ప్రభుత్వం నిధుల బిల్లులు సకాలంలో ఇవ్వడం లేదని, రైల్వే రంగాన్ని కాంగ్రెస్ పట్టించుకోలేదని ఆరోపించారు.

## పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

**- మండల పశువైద్యాధికారి డాక్టర్ కె రాజు**




**పర్వతగిరి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :**

పర్వతగిరి మండలంలోని అనంతారం గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమం 15-10-2024 నుండి 14-11-2024 వరకు మండలంలోని ప్రతి గ్రామంలో నిర్వహించబడును. పశువులలో గాలికుంటు వ్యాధి రాకుండా నిరోధించటం కొరకు ఈ టీకాలు వేయడం జరుగుతుంది. కావున ప్రతి గ్రామంలోని పశువుకి టీకాలు వేయించుకోవాలి అని మండల పశువైద్యాధికారి డాక్టర్ కె రాజు తెలిపారు. మంగళవారం రోజు అనంతారం గ్రామంలో నిర్వహించినటువంటి ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో మొత్తము తెల్ల పశువులు 15, నల్ల పశువులు 78 కి ఉచిత గాలి కుంటు నిరోధక టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెవిఓ అమరావతి, గోపాల మిత్రులు కుమార్, లక్ష్మణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.నోట్ :- నేడు గోపనపల్లి గ్రామంలో టీకాలు వేయబడును కావున తప్పక మీ పశువులకు టీకాలు వేయించుకోగలరు.

## గిట్టుబాటు ధర కల్పించి రైతు పక్షపాతిగా నిలవాలి.



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, అక్టోబర్ 15 ( ప్రజాజ్యోతి ) :**

మండలంలోని రంగరాయ గూడెం గ్రామంలో నూతనంగా స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డిలను మంగళవారం వారి నివాసంలో సిపిఎం బృందం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్ మాట్లాడుతూ నూతనంగా మార్కెట్ ఛైర్పర్సన్ గా బాధ్యతలు జూలుకుంట్ల లావణ్య చేపట్టడం సంతోషకరమని, రైతులు పండించిన ప్రతి పంటను మార్కెట్ కు వచ్చే విధంగా కృషి చెయ్యాలని ఆయన కోరారు. చిల్లర కాంటాలను అరికట్టాలని అన్నారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోతున్నారని, సరియైన గిట్టుబాటు ధర లేక బయట అమ్ముకునే పరిస్థితి ఉందన్నారు. మార్కెట్ కు వచ్చే పంటకు సరైన గిట్టుబాటు ధరను కల్పించే విధంగా పని చేయాలని రైతు పక్షపాతిగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఇప్పగూడెం కార్యదర్శి గట్ల మల్లారెడ్డి, రంగరాయిగూడెం గ్రామ సహాయ కార్యదర్శి ములుకుంట్ల రాజు, పార్టీ మండల కమిటీ సభ్యులు పోలాసు పరమేష్, పార్టీ శాఖ కార్యదర్శులు తొడెంగల ఐలయ్య, లింగనబోయిన రాజు, పార్టీ సభ్యులు పోలాసు సాంబయ్య, దాసరి కొమురయ్య, ముప్పిడి గంగయ్య, కుర్ర నరేష్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి మాట్లాడుతూ అందరి రైతుల పట్ల నిజాయితీ, నిబద్ధతతో ఏ గ్రామాల రైతులైనా ఎలాంటి తరతమ్యాలు లేకుండా, రైతు పండించే ప్రతీ పంటను మార్కెట్ కు తరలించే విధంగా శాయశక్తులా కృషి చేస్తానని, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ ను అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్ళడానికి పాటుపడతానని వారు తెలిపారు.

# కలెక్టర్ గ్రీవెన్స్ దరఖాస్తులపై కదిలిన యంత్రాంగం





**- ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్నారని దరఖాస్తు**

**- రోడ్డు కావాలని మరికొందరి దరఖాస్తు**

**- కలెక్టర్ ఆదేశాలతో కదిలిన అధికారులు**

**ఆత్మకూరు, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి):**

సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్ దరఖాస్తులపై అధికారులు కదిలారు. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు ఆత్మకూరు మండలంలో పర్యటించారు. ఆత్మకూరు పెద్ద చెరువు వెనకాల గల సర్వే నంబర్ 791 నందు గల ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమిస్తున్నారని గ్రీవెన్స్ సెల్ లో కొందరు దరఖాస్తు చేశారు. దీని ఆధారంగా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని నాగ పద్మజ మరియు అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస రావు మంగళవారం 791 సర్వే నంబర్ పరిశీలన చేశారు. ఇట్టి విషయాన్ని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి లెటర్ ద్వారా తగు చర్యకై తెలియజేస్తామని తెలిపారు. ఎంపీడీవో ఆఫీస్ వెనకాల గల రోడ్డు నిర్మాణం గురించి కొందరు దరఖాస్తు చేశారు. అట్టి రోడ్డు నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. ఉపాధి హామీలో ఫార్మేషన్ రోడ్డు ఎస్టిమేట్ చేయాలని ఈజిఎస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వో జగన్మోహన్ రెడ్డి, ఏపిఓ రాజిరెడ్డి, ఈసీ శ్రీధర్, రాము టిఏ లు సురేష్, శ్రీధర్, సుధాకర్, ఆత్మకూర్, గూడెపాడు గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించాలి

**- జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):**




ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించుటకు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా చెప్పారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలను తప్పక పాటించాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని 2 లక్షల 66 వేల 664 లబ్దిదారులకు 509 రేషన్ షాపుల ద్వారా ప్రతినెల నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ తెలిపారు. జిల్లాలోని 919 అంగన్వాడి సెంటర్ల ద్వారా ఆరోగ్య లక్ష్మి పథకం క్రింద గర్భిణి బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలో ప్రజలకు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఆహార భద్రతా చట్టం ప్రకారం నాణ్యమైన బియ్యం, నిత్యావసర సరుకులు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఫోర్టిఫైడ్ బియ్యం వినియోగం కారణంగా మహిళల్లో ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపం అధిగమించవచ్చన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్న ఫోర్టిఫైడ్ బియ్యం ప్రయోజనాలు ప్రజలకు తెలియజేసి, వాటిని వినియోగించేలా అవగాహన కలిగించాలన్నారు. ఎం.ఎల్.ఎస్. పాయింట్ల వద్ద ఖచ్చితమైన తూకం ఉండేలా చూడాలన్నారు. థంబ్ వేసిన వెంటనే డీలర్లకు రేషన్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజలకు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలకు బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ, వినియోగంపై పటిష్టమైన నిఘాతో తనిఖీలు చేయాలన్నారు. ఇందుకోసం పౌర సరఫరాలు, రెవిన్యూ, ఫుడ్ సేఫ్టీ, తూనికలు కొలతలు అధికారుల ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలు, వసతి గృహాలలో ఆహారం నాణ్యతలు తరచూ తనిఖీలు చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అవకతవకలకు పాల్పడిన ఏడుగురు రేషన్ డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు రేషన్ దుకాణాలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. విజిలెన్స్ కమిటి సభ్యులు హాస్టళ్లు తనిఖీ చేసి మెనూ పాటిస్తున్నారా లేదా పరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. కమిటీ సభ్యులు చేసిన సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఉమారాణి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, జడ్పీ సిఈఓ రామి రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా పౌర సరఫరాల శాఖ డియం సంధ్యారాణి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, రేషన్ దుకాణ డీలర్ సంఘ కార్యదర్శి దామోదర్, ఉపాధ్యక్షులు రాంచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ సదస్సుకు భారీగా తరలిరండి

**భీమదేవరపల్లి అక్టోబర్ 15 ప్రజాజ్యోతి :**



నిజామాబాద్ లో జరగనున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సుకు భారీగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఈనెల 16న జరిగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం నాడు ఎమ్మార్పీఎస్ , దాని అనుబంధాల సంఘ నాయకులు విలేకరులతో మాట్లాడారు. మందకృష్ణ మాదిగ 30 ఏళ్లు పోరాడి వర్గీకరణ సాధించారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణను స్వాగతించి, మొన్నటి టీచర్ ఉద్యోగాల భర్తీలో వర్గీకరణ పాటించకుండా ద్రోహం చేశారని అన్నారు. రానున్న గ్రూప్ 2, 3, 4 నియామకాల్లోనైనా వర్గీకరణ అమలు చేయాలనే లక్ష్యంతో నిజామాబాదులో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సదస్సుకు మాదిగలు, వారి ఉప కులాల నాయకులు భారీ సంఖ్యలో తరలిరావాలని వెంకటస్వామి కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి కొలుగూరి అశోక్, నాయకులు బత్తుల చంద్రమౌళి, ముక్కెర సంపత్ కుమార్, గడిపే బాలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీజేపీని బలోపేతం చేయడమే మన లక్ష్యం






**- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాదిస్తుంది**

**- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

**పర్వతగిరి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో 262వ బూత్ లో, చింతానెక్కొండ 246వ బూత్ పరిధిలో తెలంగాణలో బీజేపీని బలోపేతం చేసే లక్ష్యంతో సాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి ప్రధాన సేవకుడు, దేశంలోని నూట నలభై కోట్ల ప్రజలకు నేతృత్వం వహిస్తున్నారని, విధి నిర్వహణ కోసం పగలనక రాత్రనక ప్రధాని పని చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మనందరికీ ఆదర్శం,పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారు. దేశ హితం కోసం పనిచేసే పార్టీ బీజేపీ అని కొనియాడారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీని ఇప్పుడు అధికారం లో ఉన్న పార్టీనీ చూస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధినీ కుంటుపడేలా చేస్తున్నారని, 2047 వరకు భారత్ అభివృద్ధి చెందిన దేశంగా చేయాలని లక్ష్యంతో ప్రధాని మోడీ పని చేస్తున్నారన్నారని జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. ఎందుకోసం తెలంగాణ కావాలని కోరుకున్నమో అది నెరవేరాలి అంటే బీజేపీ స్థానిక ఎన్నికలల్లో విజయం సాధించడం అవసరమనన్నారు. ప్రధాన మంత్రి నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల నిరాశతో ఉన్నందున ఉత్సహంగా బిజెపి పార్టీ సభ్యులు అవుతున్నారని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌లో సభ్యత్వ నమోదు లక్ష్యాలు వివరించి, పార్టీ శ్రేణులు ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మార్గనిర్దేశం చేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సభ్యత్వ నమోదు ప్రక్రియ ఎంతో దోహదపడుతోందని అన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి వెళ్లి అన్ని వర్గాల నుంచి సభ్యత్వాలు స్వీకరించాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ బూత్ లలో సభ్యత్వ నమోదు లక్ష్యాలను వివరించి, పార్టీ శ్రేణులు పెద్ద మొత్తంలో సభ్యత్వ నమోదు చేపట్టాలని అధిష్ఠానం నిర్ణయం తీసుకుందని మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, రాష్ట్ర నాయకులు ముత్తిరెడ్డి కేశవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఏకాంతం గౌడ్, బిజెపి నాయకులు కుడికాల శ్రీధర్, కన్నయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగోళ్ల భరత్ వీర్, నియోజకవర్గ శక్తికేంద్ర ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, పలు మోర్చా నాయకులు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం ఇచ్చుకో.. కోడిగుడ్లను పుచ్చుకో





**-కోళ్ల ఫామ్ యజమాని వినూత్న రీతిలో దందా**

**మొగులపల్లి అక్టోబర్ 15 ప్రజాజ్యోతి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మెట్టుపల్లి గ్రామానికి చెందిన వరలక్ష్మి కోళ్ల ఫారం యజమాని పెండెం రాజేందర్ కోడి పిల్లలకు రేషన్ బియ్యాన్ని దానగా పోస్తున్నారు. ఇట్టి విషయంపై యజమాని రాజేందర్ ను విలేకరులు వివరణ అడగగా మాకు డాక్టర్ పోసుకోమని చెప్పాడని వివరణ ఇచ్చాడు ఈ రేషన్ బియ్యం ఎక్కడివని అడగగా చుట్టుపక్కల గ్రామాల నుండి ఎల్లారెడ్డి పల్లె, వేములపల్లి, మెట్టుపల్లి, మొట్లపల్లి గ్రామాల నుండి వచ్చి నా దగ్గర రేషన్ బియ్యం ఇచ్చి కోడిగుడ్లు తీసుకొని పోతున్నారని వివరణ ఇచ్చారు. రేషన్ బియ్యం అమ్ముకొని కోడిగుడ్లు తీసుకునే రేషన్ కార్డు హోల్డర్ల రేషన్ కార్డు రద్దు చేయాలని పేదలు తినే రేషన్ బియ్యాన్ని తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి కోడిగుడ్లకు విక్రయిస్తున్నారని, తప్పు కాదని అడగగా వారే తీసుకొచ్చి నాకు ఇస్తున్నారు కదా మీరు ఏం చేసుకుంటారో చేసుకోండని, నన్ను ఎవరు ఏం చేయలేరు నేను ఎప్పటి నుంచో రేషన్ బియ్యంను పోస్తున్నాను మీ ఇష్టం ఉన్నట్టు చేసుకోండని చెప్పినాడు. రేషన్ బియ్యం సొమ్ము చేసుకునేటువంటి రాజేందర్ పై రేషన్ బియ్యాన్ని అమ్ముకునే కార్డు హోల్డర్ల రేషన్ కార్డులను రద్దు చేయాలని వారిపై చట్టపరమైన



చర్య తీసుకోవాలని పేద ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి

**-అబ్దుల్ కలాం ను యువత ఆదర్శంగా తీసుకోవాలి**

**-యూత్ కాంగ్రెస్ మాజీ అసెంబ్లీ అధ్యక్షులు గజ్జెల రమేష్**



**భీమదేవరపల్లి అక్టోబర్ 15 ప్రజాజ్యోతి :**

సామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నత శిఖరాలను అధిరోహించిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం నవతరానికి యువతరానికి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం .తాను పేదరికాన్ని కష్టాలను బాల్యంలో ఎదుర్కొని మొక్కవోని దీక్షతో ఆత్మవిశ్వాసంతో విద్యనభ్యసించారు ఒక స్థిరమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యం చేరాలని కలలు కనడమే కాకుండా దాన్ని సాధించిన మహా వ్యక్తి భారతదేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన ఆ మహానుభావుడి జీవితం మనకు నిత్య ప్రేరణ తన చిన్నతనము నుండి క్రమశిక్షణతో అంకిత భావంతో తాను చేస్తున్న తాను అనుకున్న లక్ష్యం గురి తప్పలేదు రామేశ్వరం నుండి రాష్ట్రపతి వరకు ఏ చిన్న పొరపాటు చేయకుండా తన జీవితకాలమంతా అంకితభావంతో ఎదిగి ఒదిగిన భారత రాష్ట్రపతి భారతరత్న శాస్త్రవేత్త ఘనమైన నివాళులు అర్పించిన భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ నాయకులు గజ్జల రమేష్ ,డాక్టర్ ఎదులాపురం తిరుపతి, బొల్లంపల్లి రాజు , ఐలయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆదర్శ యువ మండలి నూతన కమిటీ ఎన్నిక




**దేవరుప్పుల అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి):-**

మండలంలోని పెద్దమడూరు గ్రామంలోని ఆదర్శ యువ మండలి నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కారుపోతుల సందీప్, ఉపాధ్యక్షుడిగా సంగి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా బోనగిరి నాగరాజు, స్పోర్ట్స్ కన్వీనర్ గా ఆకవరం రాజు, కల్చరర్ ఇన్చార్జిగా కర్రె అశోక్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారు మాట్లాడుతూ.. గ్రామ సమస్యల పరిష్కారం, గ్రామ అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. చంద్రగిరి సంపత్, ముత్యాల నరేష్, పెదగోని రాజు, దూడల ఉపేందర్, అరవింద్, చిక్కుల వెంకటేష్, గోడిశాల రాజేందర్, రంజిత్, ప్రదీప్, శివ, సురేష్, బింగి శ్రీకాంత్, చెరుకు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## 212 మంది నూతన ఉపాధ్యాయులకు పాఠశాల కేటాయింపు.

**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, అక్టోబర్ 15 :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో డీఎస్సీ 2024 ప్రకారము 1:1ఎంపిక కాబడిన అభ్యర్థులందరి మంగళవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి ఆవరణలో అన్ని కేటగిరీల అభ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి 212 మంది అభ్యర్థులందరికీ పాఠశాలలు కేటాయించినట్లు ,జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ యం. రాజేందర్ తెలియజేశారు. ఉపాధ్యాయులు అందరూ నేడు పాఠశాలల్లో చేరవలసిందిగా తెలియజేశారు. నూతన ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు అందజేస్తూ గుణాత్మక విద్యను అందించి దేశానికి ఉత్తమ పౌరులను అందించవలసిన బాధ్యత మీపై ఉన్నదని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన 4 మందికి జైలు శిక్ష, జరిమానా

**నర్సంపేట, ప్రజాజ్యోతి తేది ,15.10.2024 :**



ప్రెస్ నోట్ నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురు వ్యక్తులు మద్యం తాగి వాహనాలు నడుపుతూ ఇటీవల పోలీసు వారి వాహన తనిఖీలో పట్టుబడగ వారిని నర్సంపేట కోర్టులో హాజరుపరచగా, నర్సంపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కొత్త లక్ష్మీనారాయణ ఈ నలుగురికీ ఒక్కొక్కరికి ఐదు రోజుల జైలు శిక్ష మరియు 1000/- రూపాయలు జరిమాన విధించడం జరిగింది. వారి వివరాలు1) చింత కింది సురేందర్,2)మాలోత్ సంతోష్,3) దారా అరుణ్, 4) మహమ్మద్ అహ్మద్, కావున నర్సంపేట పట్టణ ప్రజలకు పోలీసు వారి విన్నపం మద్యం సేవించి వాహనాలు నడపరాదు. ఒకవేళ వాహనాలు నడిపితే కఠినమైన చర్యలు తీసుకోబడును, వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు కొరకు ఆర్టీవో సిఫారసు చేశారు.

## మా తండా రోడ్డు బాగు చేయించిన ఎస్సై కుశ కుమార్





**కొత్తగూడ అక్టోబర్15 (ప్రజాజ్యోతి) :**

కొత్తగూడ మండలం రామన్నగూడెం జిపి కి మండల కేంద్రం నుండి వెళ్ళడానికి తక్కువ దూరం తో కొత్తపల్లి క్రాస్ నుండి వెళ్ళాలి. ఆ తండాకు రహదారి ఆ చెరువు కట్టే... ఆ కట్ట చిత్తడిగా గుంతలు పడి ఉండడంతో వెళ్లాడానికి ఇబ్బంది పడుతున్న తండావాసులు. ఈ విషయం కొత్తగూడ ఎస్సై పి కుశకుమార్ ద్రుష్టి కి రావడం తో వెంటనే స్పందించి కట్టపై మొరం పోయించి రోడ్డు పైన ఉన్న గుంతలు పూడ్చి రోడ్డు వేయించారు. రామన్నగూడెం తండావాసులు ఎస్ఐకి కృతజ్ఞతలు తెలుపుతు శాలువ తో సన్మానించారు ఈ కార్యక్రమం లో ఎస్ ఐ తో పాటు కొత్తగూడ పోలీస్ గ్రామ పెద్దమనుష్యులు,యువత పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలి






**- ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం స్వచ్ఛందంగా సేవ చేయాలి**

**-రామప్పలో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2024 కార్యక్రమం ప్రారంభం**

**- హాజరైన ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):**

రామప్ప దేవాలయం యొక్క ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని,ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం స్వచ్ఛందంగా సేవ చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటలో ఉన్న ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పలో మూడవ వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ - 2024 ట్రైనింగ్ ప్రోగ్రాం, యువ టూరిజం క్లబ్ ట్రైనింగ్ ప్రోగ్రాం -2024 ను ములుగు జిల్లా కలెక్టర్ దివాకర మంగళవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2024 - వర్కింగ్ ఆన్ ది ఫ్యూచర్ అనే థీమ్‌తో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ (డబ్ల్యూహెచ్ వి)2024 ను 15 అక్టోబర్ 2024 నుండి 26 అక్టోబర్ 2024 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం స్వచ్ఛందంగా సేవ చేయడం ఒక ప్రత్యేకమైన అనుభవమని అన్నారు. డబ్ల్యూహెచ్ వి)లో మాతో చేరండి అనే నినాదంతో ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమం కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ నిర్వహిస్తుందని,40 మంది వాలంటీర్స్ దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి యువ టూరిజం క్లబ్స్ తెలంగాణ స్టేట్ లోని వివిధ కాలేజీల నుండి 40 మంది స్టూడెంట్స్ మొత్తంగా 80 మంది వాలంటీర్స్ పాల్గొనడం జరుతుందని తెలిపారు. చరిత్ర సంస్కృతి సాంప్రదాయాలు పర్యాటకం కాకతీయుల చరిత్ర కాకతీయుల కన్స్ట్రక్షన్ టెక్నాలజీ ఇతర అంశాలపై లెక్చర్స్,ఫీల్డ్ ట్రిప్స్ ఉంటాయని,తెలంగాణ పర్యాటక శాఖ తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ట్రైనింగ్ అనేది ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమైందని,ట్రైనింగ్ లో దేశంలోని వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్ల ద్వారా వివిధ సబ్జెక్టుల మీద క్లాసు నిర్వహించడం జరుగుతుందని,ఫీల్డ్ ట్రిప్ లో కూడా చరిత్ర సాంస్కృతి సంప్రదాయాలు టెక్నాలజీ గురించి ఫీల్డ్ ట్రిప్ లో ఎక్స్ ప్లెయిన్ చేయడం జరుగుతుందని,ఇది ఒక మంచి ఎంటర్ టైన్మెంట్ గా వాలంటీర్స్ కు ఉపయోగపడుతుందని, స్టూడెంట్స్ ఏ సబ్జెక్టులు చదివినా కూడా చరిత్ర అనేది కంపల్సరీ ఏ సబ్జెక్టు వారికైనా అవసరం ఉంటుందని,తెలుసుకోవడం చాలా ముఖ్యమైందిగా భావించాలని చెప్పారు.ప్రొఫెసర్ పాండురంగారావు మాట్లాడుతూ..కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ రామప్పని యునెస్కో తీసుకు రావడానికి ఏ విధమైన ప్రయత్నాలు జరిగాయో విషాధికరించారు.కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ట్రస్ట్ మెంబర్ శ్రీధర్ రావు మాట్లాడుతూ కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ పుట్టుక దాని విధివిధానాలు పని విధానం ఏ విధమైన పనులు చేశార అనే దానిపై విషదీకరించారు.జిల్లా టూరిజం అధికారి శివాజీ మాట్లాడుతూ..యువ టూరిజం క్లబ్స్ ద్వారా స్టూడెంట్స్ కు పర్యాటక రంగం మీద ఎక్కువ ఆసక్తి కలుగుతూ వివిధ ప్రదర్శనలు ఇవ్వడం వలన విజ్ఞానం పొందవచ్చని అన్నారు.ములుగు డిగ్రీ కాలేజ్ హిస్టరీ లెక్చరర్ లత మాట్లాడుతూ..హిస్టరీ స్టూడెంట్స్ కు ఇలాంటి కోర్సెస్ చాలా ఉపయోగపడతాయని అన్నారు.చివరగా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ మాట్లాడుతూ..యువ టూరిజం క్లబ్స్ అనే కాన్సెప్ట్ మినిస్ట్రీ ఆఫ్ టూరిజం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా పరిచయం చేసి దేకో అపన దేశ్ అనే కార్యక్రమంలో భాగంగా మన చుట్టుపక్కల ప్రదేశాలను చూసి తర్వాత వేరే ప్రదేశాలకు చూడడానికి టూరిజం క్లబ్స్ అనే కాన్సెప్ట్ ద్వారా ప్రతి స్కూల్ కాలేజీ లో టూరిజం క్లబ్ క్రియేట్ చేసి పిల్లలకు పర్యాటకం చరిత్ర సంస్కృతి మీద అవగాహన కలిగే విధంగా ఈ క్లబ్స్ నిర్వహిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమం నిర్వహించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ఎంపిడిఓ రాజు,యోగటీచర్ యోగి రాంబాబు,రామప్ప దేవాలయ టూరిస్ట్ గైడ్స్ విజయ్,వెంకటేష్,కేంద్ర పురావస్తు శాఖ సిబ్బంది, దేవాదాయ శాఖ సిబ్బంది, పర్యాటక అభివృద్ధి సంస్థ సిబ్బంది శ్రావణ్,రంజిత్, దేశంలోని నలుమూలల నుండి వచ్చిన వాలంటీర్స్, హైదరాబాద్ సిటీ కాలేజ్ స్టూడెంట్స్,వరంగల్ పింగిళి మహిళా కాలేజీ స్టూడెంట్స్, కాకతీయ యూనివర్సిటీలో హిస్టరీ స్టూడెంట్స్,టూరిజం స్టూడెంట్స్,కాకతీయ యూనివర్సిటీలోని జియాలజీ స్టూడెంట్స్, ములుగు డిగ్రీ కాలేజ్ స్టూడెంట్స్,తమిళనాడు నుండి ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్, హైదరాబాద్ జెఎన్టీయు ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో వ్యవసాయ అధికారి పంట క్షేత్ర సందర్శన

**గార్ల,అక్టోబర్ 15(ప్రజా జ్యోతి) :**

గార్ల మండలంలోని ముత్తి తండ, కోట్యా నాయక్ తండా లలో డివిజనల్ అధికారి ఏడిఎ అజ్మీరా శ్రీనివాస్ తో కలిసి ఏవో రామారావు మిర్చి, ప్రత్తి, పంట క్షేత్ర సందర్శన చేశారు. మిర్చి పంటల పై ముడత, కింది ముడత, నల్లి సమస్యలు కనిపిస్తున్నాయన్నారు. వాటి నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు, సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు ఆచరించాలని వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు..గార్ల మండలం ముత్తి తండా కోట్యా నాయక్ తండాలలో మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయక సంచాలకులు ఏడిఎ శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారి కె రామారావు పూజితలతో కలిసి మిర్చి పత్తి క్షేత్ర సందర్శన చేపట్టి రైతులకు పలు సూచనలు చేయడమైనది. ప్రస్తుతం మిర్చి పంటలలో పై ముడత,కింది ముడత మరియు నల్లి సమస్యలు కనిపిస్తున్నాయని వీటి నివారణకు సమగ్ర సస్య రక్షణ చర్యలు మరియు సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు ఆచరించాలని కోరినారు. కాంప్లెక్స్ ఎరువులను అతిగా వినియోగించవద్దని సిఫారసు మేరకే వ్యవసాయ అధికారుల సలహా మేరకే వాడాలని, ముడత నివారణకు జిగురు పూసిన పసుపు రంగు, నీలిరంగు మరియు తెల్లరంగు అట్టలను ఎకరాకు 30 చొప్పున



అమర్చుకోవాలని తద్వారా ముడత కలగజేసే పురుగుల నివారణ సాధ్యమవుతుందని పై ముడత నివారణకు విప్రోనిల్ ఒక లీటర్ నీటికి 2మిల్లి లిటర్లు పై ముడత, క్రింది ముడత ఉన్నట్లయితే డైపెన్ థయరాక్ 2 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించడమైనది. ప్రత్తి లో రసం పీల్చే పురుగుల నివారణ ఎసిటామాప్రిడ్ థయో లో వేప నూనె ను కలిపి వాడాలని వరి లో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు వ్యాపించింది.అని నివారణ కాపర్ ఆక్సీ క్లోరోమైడ్ మరియు కాసుగ మైసిన్ అనే మిశ్రమ మందు ను1.5గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి వాడాలని సూచించడమైనది.

# బీసీ కుల గణనలో ముదిరాజ్ లు విధిగా తమ పేర్లను నమోదు చేయించుకోవాలి


- ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఏలో మార్చాలి
- తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్



**మరిపెడ,అక్టోబర్15 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణనమొదలుపెట్టినందున రాష్ట్రంలోని ముదిరాజ్ అందరూ తమ పేర్లను విధిగా నమోదుచేయించుకోవాలని, పేరు చివరన ముదిరాజ్ అని పదం చేర్చి ముందుకు పోవల్సిన అవసరం ఉందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని అర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ గణన చేయడం సాహసోపేతం, శుభపరిణామమని దీనిని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. జనాభాకు అనుగుణంగా పదవులు లేక అట్టడుగు వర్గాలు రోజురోజుకు అట్టడుగుకు పోకుంటూ, సంపద వర్గాలు మరింత సంపద పెంచుకుంటూ పోతున్నారే తప్పా ఆర్థిక విధానాలతోని ఆర్థిక వనరులను ఉపయోగించుకుని అట్టడుగు స్థాయిలో ఉన్న వెనకబడిన వర్గాలను ముందుకు తీసుకుపోవడానికి బీసీ కుల గణన ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజ్ లకు దశాబ్దాల కాలంగా అన్యాయం జరుగుతుందన్నారు. జనాభా అనుగుణంగా పదవులు రాకా పార్టీ పరమైన, ప్రజా ప్రాతినిధ్యం వహించే పదవులు పొందక ముదిరాజ్ లు రోజురోజుకు ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. జనాభా సేకరణలో అన్ని జిల్లాల అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు గ్రామ స్థాయి వరకు కుల గణనలో పాల్గొని ముదిరాజ్ లలో చైతన్యం తీసుకువచ్చి తమ పేర్లను నమోదు చేసుకునే విధంగా తీవ్రంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ ల సంఖ్య బయటికొచ్చే విధంగా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర వరకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు, రాష్ట్ర, జిల్లా, మండలాల కార్యవర్గం పని చేయాలని పిలుపునిచ్చారు. కులగణనలో ముదిరాజ్ లు చేపట్టే వృత్తికి సంబంధించింది స్పష్టంగా మత్స్యకారులుగా నమోదు చేయించుకొని రాష్టంలో ముదిరాజ్ ల మత్స్యకార్మిక సంఖ్య చూపించే విధంగా ముదిరాజ్ కృతనిశ్చయంతో ముందుకు సాగాలన్నారు. కుల గణనలో మత్స్య వృత్తిని ముదిరాజ్ లు ప్రత్యేకంగా రాయించుకోవల్సిన అవసరం ఏర్పడిందన్నారు. రాష్టంలో 5 వేల పైచిలుకు ఉన్న మత్స్యపారిశ్రామిక సంఘాలలో 4500 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు అధ్యక్షులు ఉన్నారని, మత్స్య కార్మికులలో 90 శాతం ముదిరాజులే ఉన్నందున బీసీ గణన ముందు,గణన తర్వాతనైనా సంఖ్యకు అనుగుణంగా ముదిరాజ్ లకు రాష్ట్ర ప్రభుత్వ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మత్స్య వృత్తి చేపట్టిన వారికి అనేక సబ్సిడీలు అందించిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా సబ్సిడీలు అందించాలని కోరారు. ముదిరాజ్ లు బిసి డిలో ఉండటం వలన ఉద్యోగ,విద్య పరంగా దూరంగా ఉండి విద్య, ఉద్యోగాలకు నోచుకోక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే బీసీ కమిషన్ ముదిరాజ్ లను బిసి డి నుండి బిసి ఏలోకి మార్చే ప్రక్రియను చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకారసంఘం చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మారబోయిన రాంభద్రం ముదిరాజ్, పెద్ది సైదులు ముదిరాజ్, మరిపెడ మండల అధ్యక్షులు బయ్య ఉపేందర్ ముదిరాజ్, దంతాలపల్లి కార్యదర్శి సాదు రాములు ముదిరాజ్, జిల్లా ప్రమోటర్ చెన్నబోయిన ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు గంగరబోయిన రమేష్ ముదిరాజ్, మారబోయిన కేశవ్ ముదిరాజ్,గొడుగు వెంకన్న ముదిరాజ్, ప్రసాద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీతో ప్రజలకు సేవాలందించాలి



- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**దామెర, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి):** పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు నిజాయితీ గాసేవాలందించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. వార్షిక పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళ వారం దామెర పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ తనిఖీ ల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ అధికారులు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీంచారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసికెమెరాలు, సన్నిహిత సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు పెండింగ్ లో తీవ్రమైన నేరాల సి. డి ఫైల్స్, స్థిరస్తి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ రికార్డులను తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని, ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, నిజాయితీ తో పనిచేస్తూ ప్రజలకు సేవలందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతర ముందస్తు సమాచారాన్ని సేకరించడంతో పాటు పోలీస్ స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలి. కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ,వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు.అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ తనిఖీలో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రంజిత్ కుమార్, ఎస్సై అశోక్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ధర్మగడ్డ తండాలో నూతన ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఎన్నిక



**అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి):-** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో ధర్మగడ్డ తండాలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య యాదగిరి అధ్యక్షతన నూతన ఇందిరమ్మ ఇండ్ల కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా వాంకుడోత్ యాకు, ఎర్రబెల్లి మమత, పంగ వెంకన్న, మూడ సోమన్న, భూక్య కవితలు ఎన్నికయ్యారు.వారు మాట్లాడుతూ.. నిజమైన లబ్ధిదారులను పేద, బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని నూతన కమిటీ సభ్యులు అన్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై చెత్త కంపు

- పట్టా భూముల ముందు సేకరించిన చెత్త డంపింగ్



**ఆత్మకూరు, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి):** జాతీయ రహదారిపై ఆత్మకూరు నుండి నీరుకుళ్ల క్రాస్ మధ్యలో సేకరించిన చెత్త డంపింగ్ చేయటంతో కంపు కొడుతోంది. ఈ డంపింగ్ వల్ల వచ్చే వాసనతో రహదారిపై వెళ్లే ప్రయాణికులు, వాహన దారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు సైతం ఈ ప్రదేశానికి రాగానే ముక్కులు మూసుకుంటున్నారు. గ్రామ పంచాయితీలో సేకరించిన చెత్త డంపింగ్ చేయటంతో దుర్గంధం వెదజల్లుతుంది. ఇదే అదనుగా తీసుకున్న కొందరు చికెన్ సెంటర్ వ్యాపారస్తులు డంపింగ్ చేసిన చెత్తలో చికెన్ వ్యర్థాలు వేస్తున్నారు. దీంతో మరింత వాసన ఎక్కువయ్యింది. డంపింగ్ యార్డులను వృధాగా వదిలేసి పట్టా భూముల ముందు చెత్త వేయడమేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి జాతీయ రహదారిపై చెత్త వేయకుండా చూడాలని ప్రయాణికులు ప్రజలు కోరుకుంటున్నారు.

# ఏఈ రాఘవేందర్ రెడ్డిని సన్మానించిన గ్రామస్తులు

**దేవరుప్పుల అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి):-** మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో గత 5 సంవత్సరాలుగా విద్యుత్ శాఖ ఏఈగా విధులు నిర్వహించిన రాజవర్ధన్ రెడ్డి జనగామలో బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా వారిని గ్రామస్తులు మంగళవారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ.. ప్రజాసేవలో నిమగ్నమై గ్రామానికి వారు ఎన్నో సేవలు అందించారు అన్నారు. వారి సేవలు మరవలేని అన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయకుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్, బీఆర్ఎస్ మండల ప్రచార కార్యకర్త నోముల వీరన్న, యువ నాయకులు ఇప్ప రాజు తదితరులున్నారు.

# పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి దయాకర్ రావు



**కొడకండ్ల / జనగామ, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :**

మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో మంగళవారం అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దయాకర్ రావు వెంట మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కెనాల్ లో పడి వ్యక్తి మృతి



**వరంగల్ సిటీ, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :**

కాళ్లకు అంటిన బురదను శుభ్రం చేసుకోవడానికి కెనాల్ లోకి దిగిన వ్యక్తి ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందిన ఘటన నగరంలోని మట్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలలోకెళితే నగరంలోని డాక్టర్స్ కాలనీ ఫేస్ 2 ప్రాంతానికి చెందిన గూడ చిరంజీవి (39) వృత్తిరీత్యా ప్రైవేట్ డ్రైవర్ గా పనిచేస్తుంటాడు. సోమవారం రాత్రి తన ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో కాళ్లకు అంటిన బురదను శుభ్రం చేసుకోవడానికి ఇంటికి సమీపంలోని డాక్టర్స్ కాలనీ వద్ద గల ఎస్సారెస్పీ కెనాల్ లో దిగాడు. అదుపుతప్పి ప్రమాదవశాత్తు కెనాల్ లో పడి కొట్టుకుపోయాడు. కెనాల్ పక్కన అతడి ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్ ఉండగా అటుగా వెళుతున్న వాహనదారులు మొబైల్ ఫోను రింగ్ అవుతుండగా చూసి అతడి భార్యకి సమాచారం అందించారు. వెంటనే చిరంజీవి కోసం కుటుంబ సభ్యులు వెతకగా ఎక్కడ కనపడలేదు. మంగళవారం గీసుకొండ మండలం బాలయ్య పల్లి ఎస్సారెస్పీ కెనాల్ నీటిలో బ్రిడ్జి వద్ద చనిపోయిన స్థితిలో ఉన్నాడు. మృతుడికి భార్య వనిత ఇద్దరు పిల్లలు కలరు. మృతుడి భార్య ఇచ్చిన వాంగ్మూలం మేరకు మట్వాడ పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

# బురద జల్లే రాజకీయాలు మానుకోవాలి

**-రాజకీయాలకు అతీతంగా మత్స్యకారుల అభివృద్ధి**

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ**

**వర్ధన్నపేట అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):**

బిఆర్ఎప్ ప్రభుత్వం కంటే నాణ్యమైన చేప పిల్లలను ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ అన్నారు.మంగళవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆయన కాంగ్రెస్ పార్టీ మండల నేతలతో పాటు గ్రామ నాయకులతో కలిసి చేరువును సందర్శించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన చేప పిల్లల పంపిణీ పేర భారీ మోసాలకు పాల్పడిన నేతలు నేడు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినటుందని ఆయన ఎద్దేవా చేశారు. మత్స్యకారులకు జీవనోపాధి పేర చేసిన చేపల పంపిణీ చాటున కల్తీలకు పాల్పడి మత్స్యకారులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపడుతున్న చేపల పంపిణీలో గత ప్రభుత్వంలో చేసినట్లు మోసాలకు పాల్పడకుండా నాణ్యమైన చేపలను అందించాలనే సంకల్పంలో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.జీవనోపాధే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వం నుండి సమస్యలుంటే పరిష్కరించుకునే ప్రయత్నం చేయకపోగా నగదు బదిలీ, పరిమాణం అంటూ పనికిరాని విమర్శలు చేస్తూ మత్స్యకారుల జీవితాల్లో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్న బిఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా నీచ రాజకీయాలు మానుకోవాలని సత్యనారాయణ హితవు పలికారు.స్థానిక మత్స్యకారులు నేతలు



మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేప పిల్లల పంపిణీలో మోసాలకు పాల్పడ్డారని పంపిణీ చేసిన చేపల్లో సగటున 2 టన్నులు తెల్ల చేపలు వస్తే సుమారు 4 టన్నుల వరకు బురక చేపలు వచ్చాయని నాడు ఆ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనుకుంటే చేసే వాళ్లమని ఆ ప్రభుత్వంలో చేసిన పంపిణీ కంటే మరింత నాణ్యతతో ఈ చేప పిల్లల పంపిణీ జరుగుతున్నదని ఉద్దేశ్య పూర్వకంగా ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ ,మండల మత్స్యకార సంఘం సలహాదారుడు గుంటి కుమారస్వామి, మత్స్యకార సంఘం కొత్తపల్లి గ్రామ అధ్యక్షుడు బచ్చెల వీరన్న. కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి యాదగిరి, మత్స్యకార సంఘం దమ్మన్నపేట గ్రామ ఉపాధ్యక్షుడు చిరబోయిన రాజు, బచ్చెల స్వామి , దేవెందర్, సాయిలు, భిక్షపతి, మహార్స్వామి, పొన్నం నర్సయ్య, భిక్షపతి, , స్వామి, రాములు, కుక్కల అబ్బయ్య, నిమ్మరబోయిన పైడి, నల్లతీగల రవి, శ్రీ రామోజి బ్రహ్మచారి, చిన్న కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి

**-అబ్దుల్ కలాం ను యువత ఆదర్శంగా తీసుకోవాలి**

**- బ్రిలియంట్ ప్రిన్సిపాల్ అప్సర బేగం....**

**డోర్నకల్ అక్టోబర్15 (ప్రజా జ్యోతి) :**

భారతరత్న, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బ్రిలియంట్ కరస్పాండెంట్ ఒక్కంతుల అప్పారావు ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ అప్సర బేగం ఆధ్వర్యంలో స్కూల్ ఉపాధ్యాయులు, పిల్లలతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. డోర్నకల్ పట్టణంలో ని బ్రిలియంట్ స్కూల్ లో మంగళవారం కలాం చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అప్సర బేగం మాట్లాడుతూసామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నత శిఖరాలను అధిరోహించిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం నవతరానికి యువతరానికి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం .తాను పేదరికాన్ని కష్టాలను బాల్యంలో ఎదుర్కొని మొక్కవోని దీక్షతో ఆత్మవిశ్వాసంతో విద్యనభ్యసించారు ఒక స్థిరమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యం చేరాలని కలలు కనడమే కాకుండా దాన్ని సాధించిన మహా వ్యక్తి భారతదేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన ఆ మహానుభావుడి జీవితం మనకు నిత్య ప్రేరణ తన చిన్నతనము నుండి క్రమశిక్షణతో అంకిత భావంతో



తాను చేస్తున్న తాను అనుకున్న లక్ష్యం గురి తప్పలేదు రామేశ్వరం నుండి రాష్ట్రపతి వరకు ఏ చిన్న పొరపాటు చేయకుండా తన జీవితకాలమంతా అంకితభావంతో ఎదిగి ఒదిగిన భారత రాష్ట్రపతి భారతరత్న శాస్త్రవేత్త ఘనమైన నివాళులు అర్పించిన బ్రిలియంట్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడా కరపత్రాల ఆవిష్కరణ

**గార్ల, అక్టోబర్ 15(ప్రజా జ్యోతి) :**

శ్రీ వేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే ఆటల పోటీల కరపత్రాలను మంగళవారం జాంకీ రాజు మెమోరియల్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ 32 వ వార్షికోత్సవం సందర్భంగా కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బంజారా యువజన సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య.కన్నా నాయక్,టి.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వీరు నాయక్,అడ్వకేట్ హరినాయక్,కల్చరల్ సెక్రటరీ మల్లిబాబు,బంజారా యువజన సేవా సంఘం అధ్యక్షులు భూక్య. రాంసింగ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాళోత్. శాంతికుమార్,కార్యదర్శి బాదావత్.చిన్న నాయక్,అశోక్,చిరంజీవి, రమేష్, చిన్ని, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా యువజన సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య కన్నా నాయక్, టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు వీరు నాయక్, అడ్వకేట్



హరినాయక్, మల్లిబాబు, భూక్య రాంసింగ్, మాలోత్ శాంతికుమార్, చిన్న నాయక్ తదితరులున్నారు.

# అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమావేశం..





**-పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి.**

**- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 15, ప్రజా జ్యోతి :**

హనుమకొండ జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి సిసిఐ, వ్యవసాయ, మార్కెటింగ్, తూనికలు, కొలతలు, పోలీసు, రవాణా, తదితర శాఖల అధికారులతో పాటు జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎంతమంది పత్తి రైతులు ఉన్నారు, ఎంత విస్తీర్ణంలో పత్తి సాగు అయ్యింది, గతంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తయా, ఆయా శాఖలు సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ, తదితర వివరాలను ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతుల నుండి జిన్నింగ్ మిల్లులకు పత్తి వస్తుందని, కానీ వస్తున్న పత్తిలో తేమశాతం ఎక్కువగా ఉంటుందని, నవంబర్ మొదటి వారంలో నుండి అయితే రైతుల నుండి అధిక శాతం పత్తి వస్తుందని జిన్నింగ్ మిల్లుల యజమానులు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ఈనెల మూడో వారం నుండి పత్తి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలన్నారు. పత్తి కొనుగోలు ప్రక్రియకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పత్తి కొనుగోళ్లకు సంబంధించి సందేహాల నివృతి కోసం టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉండాలన్నారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి పత్తి కొనుగోలు ఎప్పటినుండి ఎప్పటి వరకు చేపట్టే సమయం వివరాలను తెలిపేలా కరపత్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పత్తిని ఆరబెట్టి తేమశాతం లేకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిన్నింగ్ మిల్లులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి విస్తృత ప్రచారాన్ని కల్పించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పత్తి విక్రయించిన రైతులు బ్యాంకు ఖాతాలకు అనుసంధానమైన తమ ఆధార్ కార్డును ఏఈఓలు సేకరించే విధంగా చూడాలని వ్యవసాయ శాఖ జేడీ రవీందర్ సింగ్ సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. జిన్నింగ్ మిల్లుల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని యజమానులకు సూచించారు. పత్తి కొనుగోలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను చేయాలని, అందుకు తగిన చర్యలను తీసుకోవాలని అన్నారు. వర్షాలు పడుతున్నందున ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అనురాధ, సీసీఐ వరంగల్ మేనేజర్ జితేందర్, ఎంవీఐ వేణుగోపాల్, ఇతర శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణ పనుల ప్రారంభం





**పరకాల, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి :**

హనుమకొండ జిల్లా పరకాల మండలం రాజిపేట వద్ద సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం కోసం గుర్తించిన ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం కోసం అధికారులు 19 ఎకరాల 34 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించగా ఆ స్థలాన్ని రెవెన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ భూమికి సంబంధించిన వివరాలను ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, తహసిల్దార్ భాస్కర్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మీడియాతో మాట్లాడుతూ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరయ్యాయని , ఇందులో పరకాల నియోజకవర్గం పరకాల మండలానికి ఒక స్కూలును ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి 19 ఎకరాల 34 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించినట్లు పేర్కొన్నారు. సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి గుర్తించిన ప్రభుత్వ భూమికి నిర్ణయించిన హద్దులను పరిశీలించినట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటుకు నిర్మాణ పనుల ప్రారంభోత్సవం జరగనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, పరకాల మున్సిపల్ కమిషనర్ నరసింహ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఝాన్సీ రెడ్డి ని పరామర్శించిన కొడకండ్ల మండల కాంగ్రెస్ నాయకులు



**కొడకండ్ల / జనగామ, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :**

ఇటీవల తొర్రూర్ లోని షాపింగ్ మాల్ ఓపెనింగ్ సందర్భంగా జరిగిన ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో శస్త్ర చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సురేష్ నాయక్ వెంట మండల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ వేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు...





**గార్ల,అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి) :**

గార్ల మండలంలో మర్రిగూడెం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేట వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు బుధవారం నుండి ఎంతో వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సమత పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన కరపత్రంలో వివరాలు 16 నుండి బుధవారం ప్రతి ప్రత్యేక పూజలు 17న ధ్వజారోహణ కార్యక్రమం 12:15 గంటలకు శ్రీవారి కళ్యాణ మహోత్సవం 18 నిత్య హోమం,19న గరుడ వాహనంపై సేవలు 20 సాయంత్రం కోనేటిలో శ్రీవారి తెప్పోత్సవం, 21 పారువేట, అశ్వవాహన సేవ 22న దీపోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

# పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్.

**-పరకాలలో ఏబిసి సెంటర్ ఏర్పాటు..**
**-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**



**పరకాల, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి :**
పరకాలలో యానిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ) సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.మంగళవారం హనుమకొండ జిల్లా పరకాల లోని ప్రభుత్వ పశు వైద్యశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పశుసంవర్ధక, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఏబీసీ సెంటర్ ఏర్పాటుకు తగిన స్థల సేకరణ, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. పశు వైద్యశాల భవన మరమ్మతుల కోసం ప్రతిపాదనలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, తహసిల్దార్ భాస్కర్, జిల్లా పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ శ్రీనివాస్, పరకాల పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ విజయ భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గుట్కా, అంబర్ ప్యాకెట్ల పై టాస్క్‌ఫోర్స్ ఉక్కుపాదం.

**2,27,450/విలువ గల గుట్కా , అంబర్ ప్యాకెట్లు స్వాధీనం.**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 15, ప్రజా జ్యోతి :**
ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గుట్కా విక్రయాలు జరుపుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ బృందం హన్మకొండలోని టైలర్ వీధిలో రాజ్ పురోహిత్ మనీష్ ను (22) పట్టుకొని అతని వద్ద నుండి 2,27,450/రూపాయల విలువ గల నిషేధిత గుట్కా అంబర్ మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. దాడులు పూర్తి చేసిన అనంతరం నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చర్యల నిమిత్తం హన్మకొండ పోలీసులకు అప్పగించారు. ఈ దాడులలో ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజానికి మార్గదర్శకులు రచయితలే...

**-తెలంగాన సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి..**



**దామెర, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి):**
సమాజానికి మార్గదర్శకులు, రచయితలు మాత్రమే అని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్ రెడ్డి అన్నారు. స్థానికంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్క సిరా చుక్క లక్ష మెధల్లను కధిలిస్థుంధని, ప్రతి రచయిత నిత్యం వివిధ పత్రికలకు సమాజాన్ని జాగృతం చేసే రచనలు చేసి సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. పత్రికలు సమాజానికి వెలుగు దివ్వెలు అని ప్రతి పత్రిక పాఠకుల, రచయితలు, వ్యాసకర్తల కోసం పేజీ ని కేటాయించడం జరిగిందని, తమ సంఘం ఆధ్వర్యం లో రాష్ట్ర వ్యాప్తంగా తమ సభ్యులు అనేక వ్యాసాలు రాసి ప్రజల,పాటకుల ఆధరాబిమానములు పొందడం గర్వించదగిన విషయం అన్నారు. తమ సంఘం లో సభ్యత్వం నమోదు చేసుకొవాలనుకునేవారు 9848445134 కి సంప్రదించాలని అన్నారు. తెలంగాణ సామాజిక రచయితల సంఘం సమాజ నిర్మాణానికి ఎంతో మేలు చేసిందని ఆయన కొనియాడారు.

# కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేసిన డిపిఓ దేవరాజ్

**-ప్రజాజ్యోతి దినపత్రిక ఎఫెక్ట్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
గ్రామ పంచాయతీ కార్మికులను కనుకరించని కార్యదర్శి శీర్షికను సోమవారం ప్రజాజ్యోతి దినపత్రికలో వార్త ప్రచురించగా జిల్లా పంచాయతీ అధికారి స్పందించారు.ములుగు జిల్లా ములుగు మండలం జాకారం పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీ కార్మికులపై జులుంగా వ్యవహరిస్తూ ఏ అనుమతి లేకుండా ఇద్దరిని తొలగించినందుకు,అలాగే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గ్రామ పంచాయతీ కార్మికుడి వేతనం కట్ చేసిన విషయం ప్రజాజ్యోతి దినపత్రికలో ప్రచురణ కావడం వల్ల ములుగు జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ)దేవరాజ్ స్పందించి జాకారం గ్రామ పంచాయతిని సందర్శించి కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఏ విషయం అయినా పై అధికారులకు




తప్పనిసరిగా తెలియజేయాలని కార్యదర్శిని మందలించారు.

# ఉద్యోగరీత్యా బదిలీలు సహజం



**- ఐఎన్ టియుసి 327 ములుగు జిల్లా అధ్యక్షుడు రాంచందర్ ప్రధాన కార్యదర్శి ఉదయ భాస్కర్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
ఉద్యోగరీత్యా బదిలీలు సహజమని విద్యుత్ శాఖ ఐఎన్ టియుసి 327 యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు దండు రాంచందర్,ప్రధాన కార్యదర్శి ఉదయ భాస్కర్ లు అన్నారు.మంగళవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో బదిలీపై వెళ్తున్న ఏఈ సురేష్,ఎల్ఎంలు వెంకట్ రెడ్డి,సమ్మిరెడ్డి, లైన్ మెన్ వేణుగోపాల్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి సబ్ ఇంజనీర్ సాంబరాజు అధ్యక్షత వహించగా 327 యూనియన్ ములుగు



జిల్లా అధ్యక్షుడు రాంచందర్, ప్రధాన కార్యదర్శి ఉదయ భాస్కర్ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజల సమస్యలను,రైతుల సమస్యలను పరిష్కరించడంలో కృషి చేసిన అధికారుల సేవలను ప్రజలు సిబ్బంది ఎప్పుడూ మర్చిపోరని కొనియాడారు. అధికారులు వృత్తిరీత్యా ఎక్కడికి బదిలీపై వెళ్లిన ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచే విధంగా సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ఎం ఉదయభాస్కర్, ఎల్ఐ మల్లారెడ్డి,ఎల్ఎం రాజేష్,ఏఎల్ఎంలు రాజు, రమేష్,లక్ష్మణ్,కృష్ణాకర్, సురేష్,వేణు,గాలి రాజు, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పోలీసుల దీనగాద...

- పెండింగ్ లో ఏరియర్స్
- అందని మెడికల్ రీఅంబర్స్మెంట్
- పత్తాలేని బిల్లులు
- ఊసేలేని పీఆర్సీ, డిఏ, ఏరియర్స్ మరియు సరెండర్స్.




**డోర్నకల్ అక్టోబర్ 15( ప్రజాజ్యోతి) :**

కన్నీళ్లు దిగమింగుకొని దుఃఖాన్ని పంటికింద దాచుకొని కారుతున్న కన్నీళ్లను కంటిలోనే ఆపుకొని కుటుంబ సభ్యులు కండ్లల్లో మెదులుతున్నప్పటికి రాత్రి పగలు తేడా లేకుండా అహోరాత్రులు ఈ సమాజానికి కంటికి రెప్పలా కావలి కాస్తున్నారు. తమ క్షేమాన్ని మర్చిపోయి సమాజ క్షేమం, ప్రజల భద్రత కోసం నిత్యం శ్రమిస్తున్నారు. ఏ సంఘటన జరిగినా ఏ ఘటన ఎదురైన ఈ సమాజం ముందుగా నిందించేది పోలీసు వారినే కానీ వారి యోగక్షేమాలు అడిగిన నాధుడే ఉండడు అంటే ఎవరు నమ్మలేరు. కానీ ఇది నిజం...తెలంగాణలో ప్రస్తుతం పోలీసుల దీనగాదను రాస్తే రామాయణం, వింటే మహాభారతమే చీటికి మాటికి పోలీసులను తిట్టడమే తెలిసిన మనకు వారు అనుభవిస్తున్న మానసిక క్షోభ ఆవేదన వారు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్ని కావు, తెలంగాణ ప్రభుత్వంలో వారి బతుకులు మారుతాయి అని అందరిలా అని అనుకున్నారు కానీ పెనం నుంచి పొయ్యిలో పడిన చందంగా వారి బతుకులు అగమ్య గోచరంగా మారాయి కిందిస్థాయి పోలీస్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్సై ల వరకు ఎవరిని పలకరించిన మనోవేదనతో కన్నీళ్లను దిగమింగుకొని ఉద్యోగానికి లోనవుతున్నారు నెలల తరబడి రావాల్సిన ఏరియర్స్ బిల్లులు సకాలంలో అందక, పెట్టుకున్న జిపిఎఫ్ లోన్లు అందక, మెడికల్ రీయంబర్స్మెంట్, సరెండర్స్, డిఏలు నెలల తరబడి పెండింగ్లో ఉండటం మూలంగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇది సరిపోదు అన్నట్లుగా వారికి రావాల్సిన పిఆర్సి పై కూడా ప్రస్తుత ప్రభుత్వం నోరు మెదపడం లేదు. నెల నెల వచ్చే వేతనాలతో కుటుంబాన్ని సాకడానికి లోన్లు ఇఎంఐలు చెల్లించడానికి సరిపోతున్నాయి. ఒక ఇంట్లో ఎదిగిన ఆడపిల్ల పెళ్లిళ్లు చేయాలనుకున్న, వారి ఇబ్బందులు వర్ణనాతీతం సాధారణ కానిస్టేబుల్ ఇంట్లో ఎవరైనా అనారోగ్యానికి గురైతే అప్పులు చేయాల్సిన స్థితిలో ఉంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్య భద్రత కూడా వారికి వర్తించక గత 20 రోజుల క్రితం హైదరాబాదు నందు ఒక కార్పొరేట్ హాస్పిటల్ వారు అనారోగ్యంతో వెళ్లిన ఏఆర్ఎస్ఐని అడ్మిట్ చేసుకోకపోగా ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది.తెలంగాణలో కానిస్టేబుల్ నుంచి మొదలు ఏఎస్ఐ స్థాయి ఉద్యోగి వరకు గత సంవత్సరం నుండి పెండింగ్లో ఉన్న పీఆర్సి ఏరియర్స్ డిఏ ఏరియర్స్ గత సంవత్సరం నుండి సరెండర్స్ బిల్లులు మరియు టీఏ బిల్లులు మెడికల్ రీఅంబర్స్మెంట్ బిల్లులు జిపిఎఫ్ లోన్ బిల్లులు టి ఎస్ లోన్లు భద్రత లోన్లు పర్సనల్, ఎరియర్స్ ఇంకా ఇతర బిల్లులు సైతం పెండింగ్లో ఉండడంతో, సాధారణంగా కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ స్థాయి ఉద్యోగులు అవస్థలు పడుతున్నారు. నెలకు వచ్చే వేతనం పిల్లల చదువులకు ఇతర ఆరోగ్య ఖర్చులకు కుటుంబ పోషణకే సరిపోవటంతో ఇతర అవసరాలకు అప్పులు చేయాల్సిన, దుస్థితిలోకి ఇవాళ తెలంగాణ పోలీసులు నెట్టి వేయబడ్డారు. కరెంట్ బిల్లులు, వంటగ్యాసు ఇంటి పన్ను, ఇంటి అద్దె పాల బిల్లులు, పిల్లలకు స్కూల్ ఫీజులు, పండగల ఖర్చుల తో ప్రతి పోలీసు కుటుంబం దుర్భరమైన స్థితిలో నెట్టుకొస్తున్నారు. వారిని వారి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర డిజిపి సీఎం రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే వారికి రావలసిన ఆయా ఏరియర్స్ బిల్లులతో పాటు సరెండర్స్ బిల్లులను వెంటనే విడుదల చేస్తూ, ప్రస్తుతం పెరుగుతున్న నిత్యావసరాలను దృష్టిలో పెట్టుకొనికొత్త పిఆర్సి కూడా ప్రకటించి ఆదుకోవాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలి





- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- టీచర్ల అటెండెన్స్ పై కలెక్టర్ ఆగ్రహం
- టాయిలెట్ల మర్మత్తుపై సీరియస్

**ఆత్మకూరు, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు టాయిలెట్ల మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యా వనరుల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేయాల్సిన పాఠ్యపుస్తకాల గురించి కలెక్టర్ ఎంఈఓ విజయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాలలో తాగునీరు, టాయిలెట్స్, మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజన మెను పరిశీలించారు. వాటి గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో తాగునీరు, టాయిలెట్స్ మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మరమ్మతుకు బడ్జెట్ ఇస్తే పనులు చేయటానికి ఎందుకు అలసత్వం వహిస్తున్నారని మందలించారు. వాటి పనులను మొదలుపెట్టి త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతతో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. టీచర్ల అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసారు. కొందరు ఉపాధ్యాయులు అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకం చేయక పోవటాన్నిచూసి సీరియస్ అయ్యారు. స్కూల్ కు వచ్చిన వెంటనే సంతకం ఎందుకు చేయలేదని మందలించారు. తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు



**పర్వతగిరి,అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :**

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు అధ్యక్షత వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో మాలోతు శంకర్ హాజరై మాట్లాడుతూ చేతులు శుభ్రంగా ఉంచుకోవడం వల్ల అతి సార, శ్వాస కోశ వంటి రోగాల నుండి దూరంగా ఉండవచ్చని సూచించారు. జిల్లా స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ మలినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ స్నానం కన్నా చేతులను శుభ్రంగా ఉంచుకోవడం అతి ముఖ్యమని అన్నం తినే ముందు, మలవిసర్జన తర్వాత చేతులను సబ్బుతో బాగా రుద్ది శుభ్రపరచుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, ఎంఈఓ జి. లింగారెడ్డి,పంచాయతీ కార్యదర్శి రఘు,పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ అధ్యాపకులు నిరసన ర్యాలి




**జనగామ జిల్లా అక్టోబర్ 15( ప్రజా జ్యోతి ):-**

జనగామ జిల్లాలో డిగ్రీ అధ్యాపకుల నిరావధిక బంద్ లో భాగంగా రెండవ రోజు కళాశాల నుండి చౌరస్తా వరకి శాంతియుత ర్యాలి ద్వారా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు సంవత్సరాల నుండి ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడంతో కళాశాల నిర్వహణ భారంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నమన్నారు. జీతాలు ఇవ్వలేక బిల్డింగ్ రెంట్ లు కట్టలేక అప్పులు తీసుకోవచ్చి వాటికి ఇంట్రస్ట్ కట్టలేకపోతునామన్నారు. తప్పని పరిస్థితుల్లో కళాశాలలు మూసివేసి రొడ్డక్కెలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ స్పందించి వెంటనే ఫీజు రిమెంబర్స్ మెంట్ విడుదల చేయాలని కోరారు.